క్లుప్తంగా

వైభవంగా గోదాదేవి పల్లకీ సేవ



గోదాదేవి పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

జామి: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పుష్పగిరి గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మ వారి పల్లకీ సేవను బుధవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

గ్రంథాలయానికి కుర్చీల వితరణ



లైబ్రేరియన్‌కు కుర్చీలు అందజేస్తున్న విశ్రాంత హెచ్‌ఎం రామకృష్ణ

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామ శాఖా గ్రంథాలయానికి ఆ గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రవ్వా రామకృష్ణ బుధవారం ఆరు కుర్చీలు అందజేశారు. గ్రంథాలయ అధికారి కె.సూర్యనారాయణ, స్థానికులు రాపాక అచ్చిం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేస్తున్న సర్పంచ్ కీర్తి

బొండపల్లి: మండలంలోని నెలివాడ సచివాలయం పరిధిలో 'ఆడుదాం-ఆంధ్రా' క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. క్రీడాకారులకు ప్రభుత్వం సమకూర్చిన స్పోర్ట్స్ దుస్తులు, కిట్లను సర్పంచ్ తాళ్లపూడి కీర్తి పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం-ఆంధ్రా' పేరుతో రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారని తెలిపారు. సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, పీడీలు

బొండపల్లి: ప్రకాశం జిల్లాలో గత నెల 30, 31వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ అండర్ -14 పోటీల్లో బాల, బాలికల విభాగంలో విజయనగరం జిల్లా జట్లు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. జిల్లా జట్టు తరపున గొట్లాం ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బి.హరి, కె.రిషేంద్ర, ఎం.లిఖిత, సీహెచ్.రమాదేవి, పి.మానస, టి.అనిల్ ప్రాతినిధ్యం వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ-2 ఏ.వెంకటరమణ, హెచ్‌ఎం బి.శ్రీరామాచారి, పీడీలు యు.సత్యానంద్, ఎల్.వి.రమణ బుధవారం అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ప్రవల్లికకు చెక్కు అందజేస్తున్న నాయకులు

చీపురుపల్లి: మండలంలోని పర్ల గ్రామానికి చెందిన ప్రవల్లిక కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రూ.45 వేలు మంజూరైంది. సంబంధిత చెక్కును బాధితురాలికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సిఫార్సు మేరకు సీఎం సహాయ నిధి పథకం నుంచి రూ.45 వేలు మంజూరయ్యాయన్నారు. నాయకులు పొందూరు రాము తదితరులు పాల్గొన్నారు.

పెదకాదలో ఆరోగ్య సురక్ష శిబిరం రేపు

దత్తిరాజేరు: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా మండలంలోని పెదకాద గ్రామ సచివాలయం వద్ద వైద్య శిబిరం నిర్వహించనున్నామని దత్తిరాజేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్‌కుమార్ బుధవారం తెలిపారు. శిబిరాన్ని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేస్తామని, సచివాలయం పరిధి ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు.

అవ్వా,తాతలకు అండగా జగనన్న ప్రభుత్వం



వేపాడలో లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

వేపాడ: ప్రతీ నెల ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ డబ్బులను అందజేస్తూ అవ్వా,తాతలు, వితంతువులు, దివ్యాంగులకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు వేపాడలో బుధవారం సాయంత్రం ఈఓపీఆర్డీ జి.ఉమ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 8,233 మందికి ప్రభుత్వం పింఛన్ అందజేస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.3 వేలకు పెంచారని చెప్పారు. నవరత్నాల పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించిందన్నారు. అన్నివర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. టీడీపీ వారి మాయమాటలు నమ్మి మోస పోవద్దని సూచించారు. సీఎం సందేశాన్ని డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు చదివి వినిపించారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, మండల సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, మండల జేసీ ఎస్ కన్వీనర్ బోజంకి శ్రీనివాస్, మండల వ్యవసాయ సలహామండలి కమిటీ చైర్మన్ సన్యాసినాయుడు, వేపాడ సర్పంచ్ మిరపాక అర్జునమ్మ, ఎంపీటీసీ గాడి గంగతల్లి తదితరులు పాల్గొన్నారు.

- సామాజిక పింఛన్ రూ.3వేలకు పెంపు
- నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

సిఫార్సులు, లంచాలకు తావులేదు

కొత్తవలస: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులకు పథకాలు అందుతున్నాయని, పథకాల కోసం ఎవరి సిఫార్సులూ అవసరం లేదని, లంచాలకు తావులేదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలో నూతనంగా 261 మందికి మంజూరైన సామాజిక పింఛన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కష్టం తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. అటువంటి వ్యక్తిని మరోమారు సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, ఎంపీడీఓ వై.పద్మజ, తహసీల్దార్ శ్రీనివాసమిశ్ర, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



కొత్తవలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

మెరుగైన విద్య అందించాలి

- బొబ్బిలి డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజి



గర్భాం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజి

మెరకముడిదాం: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని బొబ్బిలి డిప్యూటీ డీఈఓ పి.బ్రహ్మాజీ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మెరకముడిదాం, బిల్లల వలస, గర్భాం ఉన్నత పాఠశాల లతో పాటు మెరకముడిదాం కస్తూర్బా గాంధీ విద్యాలయం, గర్భాం మోడల్ స్కూల్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించడంతో పాటు వారి విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యా యులకు సూచించారు. అలాగే ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. వంట నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. ఆయన వెంట ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. ముందుగా అధికారులు శాఖల వారీగా ప్రగతినివేదికలను, గత సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల్లో పరిష్కరించిన అంశాలను సభకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు.అలాగే నూతనంగా మంజూరైన పింఛన్లతో పాటు పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీని గ్రామాల్లో పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, ఎంపీడీఓ వై.పద్మజ, తహసీల్దార్ శ్రీనివాసమిశ్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి



కొండతామరపల్లిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి తారకరామారావు

గంట్యాడ: ధాన్యం విక్రయించుకునే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.తారకరామారావు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని కొండతామరపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. తూనిక యంత్రాన్ని తని ఖీ చేశారు. ధాన్యం విక్రయించుకునేందుకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ షీట్‌లు ఒకటి, రెండు మిల్లులకే ఇవ్వడం వల్ల అన్‌లోడింగ్‌లో ఇబ్బంది ఎదురవుతోందని, అన్ని మిల్లులకూ ఇస్తే అన్‌లోడింగ్ సమస్య ఉండదని రైతులు సూచించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని ఆయన చెప్పారు. ఆయన వెంట ఏఓ శ్యామ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంలో ఓటు వినియోగంపై అవగాహన



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్

వేపాడ: ఈవీఎంలో ఓటు వినియోగించుకునే విధానంపై వల్లంపూడి పోలింగ్ బూత్‌లో ఓటర్లకు తహసీల్దార్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో బుధ వారం అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సూచనలతో ఓటర్లకు ఈవీఎంలో ఓటు వేయడం, ఏ గుర్తుకు ఓటు వేశామో చూపించే వీవీప్యాట్‌ల పనితీరును వివరిస్తున్నామన్నారు. మండలంలోని 51 బూత్‌లలో ఈఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, మండల బీజేపీ అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

మెరకముడిదాం: వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా ప్రభుత్వం సామాజిక పింఛన్‌ను రూ.3 వేలకు పెంచింది. పెంచిన పెన్షన్లను ఉత్తరావల్లి గ్రామంలో లబ్ధిదారులకు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గురువారం ఉదయం పంపిణీ చేయనున్నారని ఎంపీడీఓ ఎం.రత్నం బుధవారం ఓప్రకటనలో తెలిపారు. మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

ఇద్దరిపై మద్యం కేసు నమోదు

వేపాడ: మండలంలోని కరకవలస,దబ్బిరాజుపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తు న్న ఇదరు వ్యక్తులను ఎస్ఈబీ సిబ్బంది బుధవారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు.. కరకవలస గ్రామానికి చెందిన కరక ఈశ్వరావు వద్ద 13 మద్యం బాటిళ్లు, దబ్బిరాజుపేటకి చెందిన ఎం.అప్పారావు వద్ద ఎనిమిది బాటిళ్లు పట్టుబడినట్లు చెప్పారు. మద్యం సీసాలను సీజ్‌చేసి కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి

- ఎస్ఈబీ సీఐ మధుకర్

విజయనగరం అర్బన్: యువత మత్తుపానీయాలు, పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ అన్నారు. మహారాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త నిర్వహణలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో 'డ్రగ్ ఫ్రీ ఇండియా చాలెంజెస్' అనే అంశంపై బుధవారం నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మత్తుపానీయాలు మనిషి కేంద్రనాడీ వ్యవస్థను దెబ్బతీస్తాయన్నారు. ఎస్ఈబీ అధికారి శైలజారామ్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయన్నారు. సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్దన్‌నాయుడు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సుభ, కార్యక్రమ కోఆర్డినేటర్ జయపాలరావు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్ఓ రవిప్రసాద్

గజపతినగరం: అగ్నిప్రమాదాల నివారణపై స్థానిక శ్రీకృష్ణావిద్యాపీఠ్‌లో విద్యార్థులకు అగ్నిమాపకశాఖ అధికారి(ఎస్ఎఫ్ఓ) ఎం.ఎస్.వి.రవిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ నుంచి లీకేజీలు వల్ల వచ్చే మంటలను వాటిని అదుపు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈసందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి మాట్లాడుతూ ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, థియేటర్లలో అగ్ని ప్రమాదాలు సంభవించేటప్పుడు భయాందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని చెప్పారు. ఇళ్ల వంట చేసేటప్పుడు వంట గది కిటి కీలు తెరిచి ఉంచాలని, వంటపూర్తయ్యాక గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



చీపురుపల్లిరూరల్(గరివిడి): తోండ్రంగిలో ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

'ఆడుదాం- ఆంధ్రా' క్రీడా పోటీలు గ్రామాల్లో ఉల్లాసంగా..ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గరివిడి మండలంలోని తోండ్రంగి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఖోఖో పోటీలను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పిల్ల అప్పలనాయుడు, జమ్ము సతీష్, సచివాలయ కన్వీనర్ జి.కన్నారావు ప్రారంభించారు. దత్తిరాజేరు మండలంలోని మరడాం, గడసాం, దత్తిరాజేరు, దత్తి, పెదమానాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

– చీపురుపల్లిరూరల్(గరివిడి)/దత్తిరాజేరు

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



కేంద్ర ప్రభుత్వ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు, సచివాలయ సిబ్బంది

గజపతినగరం: మండల కేంద్రంలో అధికారులు, సచివాలయ సిబ్బంది ఆధ్వరంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద ప్రత్యేక వాహనంలో అమర్చిన ఎల్‌సీడీ స్క్రీన్ పై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథ కాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బీజేపీ నాయకుడు దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రమణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలతో ముద్రించిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే ద్రవ,ఘన జీవామృతాల స్టాల్‌ను సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు.

బాలరాముడి విజయయాత్ర



గజపతినగరం: తిరుమల వేంకటేశ్వరస్వామి దివ్య సన్నిధినుంచి అయోధ్యలోని శ్రీరామనగర్‌కు సాగుతున్న బాలరాముడి విజయాత్ర బుధవారం గజపతినగరం మండల కేంద్రానికి చేరింది. అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు బాలరామునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ బాలరాముడి విగ్రహాన్ని ఈనెల 22వ తేదీన అయోధ్యలోని రామమందిరం రెండో అంతస్తులో ప్రతిష్ఠించనున్నారని తెలిపారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బాల రాముడికి పూజలు చేస్తున్న భక్తులు

డ్రిప్, స్పింకర్ల యూనిట్ల పరిశీలన



స్పింకర్లను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ

శృంగవరపుకోట: మండలంలోని కొత్తూరు, గోపాలపల్లి, శృంగవరపుకోట గ్రామాల్లో రైతులకు రాయితీపై అందజేసిన డ్రిప్, స్పింకర్ల యూనిట్లను ఏపీ ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ఎన్.వి.లక్ష్మీనారాయణ స్థానిక ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను సద్వినియోగించుకోవాలని సూచించారు. బింధు, తుంపర సేద్యం యూనిట్ల వల్ల ప్రయోజనాలు, వినియోగించే విధానాలను రైతులకు వివరించారు. అధికారుల వెంట సచివాలయ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు ఉన్నారు.

సావిత్రిబాయికి ఘన నివాళి



చీపురుపల్లిరూరల్: రామలింగాపురం యూపీ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ,ఉపాధ్యాయులు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఎంఈఓ విమలమ్మ

సంఘ సంస్కర్త, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని గజపతినగరం,చీపురుపల్లి,ఎస్.కోట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, వి ద్యాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల అభ్యున్నతికి, వితంతువుల సంక్షేమానికి, స్త్రీ విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు.

– చీపురుపల్లిరూరల్/ చీపురుపల్లి/లక్కవరపుకోట/కొత్తవలస/గజపతినగరం/ వేపాడ



చీపురుపల్లి: ఎంఈఓ కార్యాలయం వద్ద సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు



ఎల్.కోట: జమ్మాదేవిపేట ఆశ్రమ పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్‌పాత్రో, విద్యార్థినులు



కొత్తవలస: కంటకాపల్లి హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



వేపాడ: మోడల్ స్కూల్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

అయోధ్య అక్షితల పంపిణీ



రామలింగాపురం రామమందిరంలో అయోధ్య అక్షితలతో భక్తులు

చీపురుపల్లిరూరల్: అయోధ్య రామ జన్మభూమి నుంచి తీసుకువచ్చిన అక్షితలను మండలంలోని రామలింగా పురం, పుర్రేయవలస, రావివలస గ్రామాల్లో విశ్వహిందూ పరి షత్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. సీతారాముల చిత్రపటంతో గ్రామాల్లో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇప్పిలి నీలకంఠం, రామభక్తులు పాల్గొన్నారు.